16.09.2023,

నిడదవోలు.

**వరుసగా నాలుగో ఏడాది – వైఎస్సార్ కాపు నేస్తం**

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన లబ్ధిదారులు ఏమన్నారంటే...వారి మాటల్లోనే



సుబ్రమణ్యేశ్వరి, లబ్ధిదారు, వేమగిరి, కడియం మండలం

జగనన్నా నమస్కారం, అన్నా నేను మధ్యతరగతి కుటుంబానికి చెందిన కాపు మహిళను, మాకు మీరు వచ్చేవరకూ ఏ సహాయం అందలేదు, ఏ రాజకీయ నాయకుడు మా కాపులను గుర్తించలేదు. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీరు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సాయం చేస్తున్నారు, నేను గత ఏడాది కూడా సాయం పొందాను, మళ్ళీ ఇప్పుడు పొందుతున్నాను. కులం, మతం, రాజకీయం చూడనని మాట ఇచ్చారు, అమలుచేశారు, నాకు చాలా ఆనందంగా ఉంది, మహిళలకు సాయం చేస్తే కుటుంబాలు బాగు పడతాయని మీరు ఆలోచించి సాయం చేస్తున్నారు. మాకు వాహనమిత్ర సాయం కూడా అందుతుంది. ఏడాదికి రూ. 10 వేలు సాయం అందుతుంది. నాకు ముగ్గురు పిల్లలు, నేను చదువుకోలేదు, కానీ నా ముగ్గురు పిల్లలను బాగా చదివిస్తున్నాను, నా పెద్దమ్మాయి డిగ్రీ చదువుతుంది, పిల్లలకు విద్యాదీవెన,

వసతిదీవెన అన్నీ అందుతున్నాయి, నేను స్కూల్‌లో వంట వండుతాను, గతంలో మేం అనుకున్నదే వండేవాళ్ళం కానీ మన ప్రభుత్వంలో మీరు రోజుకో మెనూ ఇస్తున్నారు, మాకు అమ్మచేతి గోరుముద్ద తెలుసు కానీ ఇప్పుడు పిల్లలకు జగనన్న గోరుముద్ద అంటే తెలుస్తుంది, మాకు చాలా ఆనందంగా ఉంది, మా డ్వాక్రా గ్రూప్‌కు రుణమాఫీ జరిగింది, మా మహిళలకు పెట్టిన పథకాలన్నీ ఉపయోగపడుతున్నాయి, పేదవాడికి సొంతింటి కల నెరవేరింది, ప్రతి మహిళ కల నెరవేరింది, నాకు పట్టా వచ్చింది, నేను ఇల్లు కట్టుకుంటాను, నా కుటుంబానికే ఈ ప్రభుత్వంలో రూ. 4,45,000 లబ్ధి జరిగింది. వలంటీర్ వ్యవస్ధ బావుంది, అందరి అవసరాలు తీరుస్తున్నారు, మా కాపులకు గతంలో గుర్తింపు లేదు, మా కాపులకు మీరు గుర్తింపు నిచ్చారు, మా అక్కచెల్లెమ్మల దీవెనలు మీకు ఉంటాయి, ఆ దేవుడి ఆశీర్వాదాలు మీకు ఎప్పుడూ ఉంటాయి, నేను ఏ ప్రభుత్వంలో ఏ ఉపకారం పొందలేదు, కానీ మీ ప్రభుత్వంలో పొందాను, మేమంతా మీకు రుణపడి ఉంటాం అన్నా...